# ఎమ్మెల్యేను కలిసిన నాయకులు



ఆసిఫాబాద్ ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎంపీటీసీ బాదవత్ కళావతిఉత్తమ్

నార్నూర్, డిసెంబర్ 15 : నార్నూర్ మండలంలోని నాగల్‌కొండ ఎంపీటీసీ బాదవత్ కళావతిఉత్తమ్ శుక్రవారం హైదరాబాద్‌లో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. నార్నూర్ మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

# నేడు కెరీయర్ గైడెన్స్‌పై అవగాహన

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 15: ఆదిలాబాద్‌లోని సెంట్రల్ గార్డెన్‌లో హ్యూమన్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం శనివారం సాయంత్రం 6 గంటలకు ఎడ్యుకేషనల్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు ఇంతకబ్ అలం తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ నుంచి ప్రముఖ వ్యాఖ్యాత సమీర్ సిద్ధికి హాజరవుతారని తెలిపారు. కెరీయర్ గైడెన్స్‌పై విద్యార్థులకు దిశానిర్దేశం చేయడం జరుగుతుందని తెలిపారు.

# అక్రమాలకు పాల్పడితే చర్యలు

- డీఆర్డీవో కిషన్
- తాంసిలో సామాజిక తనిఖీ ప్రజావేదిక




మాట్లాడుతున్న డీఆర్డీవో కిషన్

తాంసి, డిసెంబర్ 15 : ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని డీఆర్డీవో కిషన్ అన్నారు. మండలంలోని 13 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో డీఆర్డీవో ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. 2022 ఏప్రిల్ 1 నుంచి 2023 మార్చి వరకు రూ.కోటి 48 లక్షల 2485లతో పనులు చేయగా మెటీరియల్ కోసం రూ.16,84,177 నిధులు ఖర్చు చేశారు. దీంతో మొత్తం రూ.కోటి 74 లక్షల 71,150 వివిధ రకాల పనులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. పలు గ్రామాల్లో పనుల్లో అవకతవకలు జరిగినందుకు గాను జరిమానాతో పాటు రికవరీకి ఆదేశించారు.

## పక్కన పెట్టిన జాబ్‌కార్డ్ అప్‌డేట్స్

ఉపాధి హామీ పథకంలో ప్రతి ఏటా జాబ్‌కార్డులు అప్‌డేట్స్ చేయాల్సి ఉండగా దాదాపు అన్ని గ్రామ పంచాయతీల్లో ఎక్కడ కూడా జాబ్‌కార్డులు అప్‌డేట్స్ చేయకుండా పక్కన పెట్టినట్లు తనిఖీల్లో వెల్లడైంది. అదే విధంగా గిరిగామ గ్రామంలో వాటరింగ్ లేకపోవడంతో హరితహారంలో 3138 మొక్కలు, అవెన్యూ ప్లాంటేషన్‌లో 6148 మొక్కలు అత్యధికంగా ఎండిపోగా ఫొటోలతో ఆధారాలు చూపలేదని వెల్లడైందని తెలిపారు.

## ఉపాధి పనికి రాకున్నా చెల్లింపులు

తాంసి మండలంలోని కప్పర్ల గ్రామంలో 25 మంది కూలీలకు పనికి వెళ్లకపోయినప్పటికీ రూ.14,138 చెల్లింపులు జరిగాయి. అదేవిధంగా కప్పర్ల గ్రామానికి చెందిన ఇద్దరు ఆశ కార్యకర్తలు పని హాజరు కాకపోయినా సంతకాలు చేసి చెల్లింపులు జరిగినట్లు తనిఖీల్లో వెల్లడైందని అధికారులు తెలిపారు. ఇది ఇలా ఉంటే గోట్కురి గ్రామంలో పనులు జరగకపోయిన చెల్లింపులు జరిగాయని, కూలీలు లేకుండా రూ.34,805తో యంత్రాల ద్వారా రోడ్డు నిర్మాణలు జరిగినట్లు క్షేత్రస్థాయిలో తేలిందని అధికారులు పేర్కొన్నారు. జరిగిన అక్రమాలపై రికవరీకి ఆదేశించినట్లు డీఆర్డీవో కిషన్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సురకుంటి మంజులాశ్రీధర్ రెడ్డి, అదనపు డీఆర్డీఏ కృష్ణారావ్, ప్రత్యేకాధికారి వీణ, ఎంపీడీవో ఆకుల భూమయ్య, ఏవో గంగాధర్, ఏపీవో విజయ, ప్లాంటేషన్ మేనేజర్ సూర్య ప్రకాశ్, ఎస్ఆర్పీ పాండురంగ్, సర్పంచ్‌లు స్వప్న– రత్న ప్రకాశ్, కేమ సదానందం, తూర్పుబాయి– యశ్వంత్, అండె అశోక్, అలాలి జ్యోతి –నర్సింగ్, పంచాయతీ కార్యదర్శులు బండి విజయ్‌కుమార్, గంగన్న, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## పూర్వ ప్రిన్సిపాల్ మృతికి సంతాపం



నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 15 : ఆదిలాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ టీ కిష్టయ్య నాగ్‌పూర్‌లో మృతి చెందాడు. శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ అచ్చి శ్రీనివాస్, అధ్యాపకులు, సిబ్బంది నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రఘునాథ్, సంతోష్ కుమార్, విజయ్‌కుమార్, నర్సింగరావ్, దయాకర్, సాయిప్రసాద్, అనిత, జ్యోత్స్న, రాజ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగుల ఆత్మీయ సమితి కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

ఎదులాపురం, డిసెంబర్ 15 : ఆదిలాబాద్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో దివ్యాంగుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల ఆత్మీయ సమితి కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా చందావర్ రాకేశ్, ఉపాధ్యక్షులుగా పిన్నవార్ సంతోష్, ఏనుగు లక్ష్మారెడ్డి, మహిళా అధ్యక్షురాలుగా సీతమ్మ, ప్రధాన కార్యదర్శిగా సతీశ్, జాయింట్ సెక్రటర్లుగా దిలీప్, అరుణ, ఆర్గనైజర్లుగా నిర్మల్‌కార్ బాల్‌మంకుంద్, అనసూయ, కోశాధికారిగా రాకేశ్, పట్టణ అధ్యక్షుడిగా విజయ్, ముఖ్య సలహాదారులుగా న్యాయవాది నగేశ్, రూపావత్ కబీర్‌దాస్, గౌరవాధ్యక్షుడిగా మహేందర్ రెడ్డిని ఎన్నుకున్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 15: విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం కృషి చేయాలని జిల్లా రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 17న ఆదిలాబాద్‌లోని టీఎన్జీవోస్ హోమ్‌లో పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో సభ్యులు పాల్గొన్నారు.

# ఆధార్ సెంటర్ తనిఖీ



ఆధార్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టరేట్ ఈడీఎం రవి

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 15: ఆదిలాబాద్ అర్బన్‌లో గల మావల తహసీల్ కార్యాలయంలోని ఆధార్ సెంటర్‌ను కలెక్టరేట్ ఈడీఎం రవి శుక్రవారం సందర్శించారు. ఆధార్ సర్వీసెస్‌ను ఆధార్ సెంటర్‌లో కాకుండా ప్రత్యామ్నాయంగా మొబైల్ డెస్క్‌టాప్ https:// myaadhaar. uidai. gov.in/ ద్వారా కూడా మొబైల్ నంబర్, అడ్రస్, రాష్ట్రం పేరు వంటి డీటెయిల్స్ అప్డేట్ చేసుకోవచ్చని తెలిపారు. మొబైల్ లాగిన్ ద్వారా కూడా సంబంధిత సేవలను పొందడానికి గూగుల్ ప్లే స్టోర్ లేదా యాప్ స్టోర్ నుంచి మై- ఆధార్ యాప్ వెర్షన్‌ను ఇన్‌స్టాల్ చేసుకొని కూడా ఆధార్ అప్డేట్ చేయవచ్చని అన్నారు. ఉయుడై ఢిల్లీ సెంట్రల్ ఆఫీస్ నూతనంగా తెలిపిన వివరాల ప్రకారం ఎక్కడైతే అధిక రుసుము పనులు చేశారో వారిపై తగిన చర్యలు తీసుకొని, అలాగే రూ.50,000 జరిమానా విధించబడునని పేర్కొన్నారు. సిటిజన్స్ 1947కి గాని మీసేవ సెక్షన్ కలెక్టరేట్‌లో కంప్లెయింట్ ఇవ్వగలరని తెలిపారు. జిల్లాలో కొన్ని మండలాల్లో సస్పెండ్ గురైనా ఆధార్ సెంటర్ స్టేటస్ రాష్ట్ర ఈఎస్‌డీ కమిషనర్ ఆఫీస్‌లో పరిశీలనలో ఉందని తెలిపారు.

# సంఘటనకు రిమ్స్ డైరెక్టర్ సంబంధం లేదు



ప్రొఫెసర్‌కు వినతిపత్రం ఇస్తున్న టీఎమ్మార్పీఎస్ నాయకులు

ఎదులాపురం, డిసెంబర్ 15 : రిమ్స్ మెడికల్ క్యాంపస్‌లో బుధవారం రాత్రి జరిగిన దాడి సంఘటనలో డైరెక్టర్‌కు సంబంధం లేదని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్ అన్నారు. శుక్రవారం జిల్లాకు వచ్చిన విచారణ కమిటీ సభ్యులకు టీఎమ్మార్పీఎస్ నాయకులు కలిసి వినతిప్రతం సమర్పించారు. రిమ్స్ మెడికల్ క్యాంపస్‌లో అర్ధరాత్రి ప్రొఫెసర్ డాక్టర్ క్రాంతి కుమార్‌తో మరికొందరు చొరబడి మెడికోలపై దాడికి పాల్పడారు. ఈ విషయంలో రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్‌కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఆయన బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి రిమ్స్‌లో, సూపర్‌స్పెషాలిటీ దవాఖానలో పేదలకు ఉత్తమ వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. సభ్యులను కలిసిన వారిలో జిల్లా అధికార ప్రతినిధి నక్క రాందాస్, జిల్లా కోశాధికారి లింగం పల్లి ప్రసన్నకుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి మోతె బారిక్‌రావ్, జిల్లా కార్యదర్శి కొల్లూరి స్వామి ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఎదులాపురం, డిసెంబర్15 : ఆదిలాబాద్‌లోని కైలాస్‌నగర్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓల్ట్‌హౌసింగ్ బోర్డు, అటెండర్ కాలనీ, శాంతినగర్, కుమ్మరివాడ, వాల్మీకినగర్, ఇండస్ట్రీయల్ ఏరియా పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## తేమ పేరుతో కొర్రీలు

ఎదులాపురం, డిసెంబర్ 15 : రైతులు పండించిన పత్తి పంటను మార్కెట్ యార్డుకు తీసుకొని వస్తే సీసీఐ అధికారులు తేమ పేరుతో కొర్రీలు పెడుతున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. శుక్రవారం జిల్లా మార్కెట్ యార్డును సందర్శించి రైతులతో మాట్లాడారు. వారి బాధలు తెలుసుకున్నారు. ఆయన వెంట వెంకట్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, స్వామి, సంతోష్ ఉన్నారు.

## గంజాయి పట్టివేత: నలుగురు అరెస్ట్

ఆదిలాబాద్ రూరల్, డిసెంబర్ 15 : ఆదిలాబాద్‌లో గంజాయి తరలిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ తెలిపారు. పట్టణంలో ఠాకూర్ హోటల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఎస్కే బిలాల్ (వడ్డెర కాలనీ), ఎస్కే సోహెబ్ (డాల్డా కంపెనీ), సయ్యద్ ముషారఫ్, కామ్లే ముఖేష్ (రిక్షా కాలనీ) చెందిన వారి వద్ద నుంచి 400 గ్రాముల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసిట్లు తెలిపారు.

## ఉపాధి పనుల ఎంపికకు గ్రామసభ

సొనాల, డిసెంబర్ 15 : సొనాలలో శుక్రవారం 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల ఎంపిక కోసం గ్రామసభ నిర్వహించారు. మండల కేంద్రంలో 1265 జాబ్‌కార్డులు కలిగి ఉన్న కూలీలు ఏఏ పనులు చేపడుతారో గ్రామసభలో అడిగి తెలుసుకున్నారు. వారు సూచించిన పనుల వివరాలు నమోదు చేసుకొని తీర్మానం చేశారు. గ్రామ సభలో సర్పంచ్ చెట్లపెల్లి సదానందం, ఈజీఎస్ టెక్నకల్ అసిస్టెంట్ శ్యామ్ కుమార్, జేపీఎస్ స్వామి, ఎఫ్ఏ అశోక్, శంకర్, జీవన్, సురేశ్ రెడ్డి, వేణు, రవీందర్, రాజన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## గర్భిణులకు వైద్య పరీక్షలు

భీంపూర్,డిసెంబర్15 : భీంపూర్ పీహెచ్‌సీలో శుక్రవారం ధనోరా వెల్‌నెస్ సెంటర్ పరిధి గర్భిణులకు వైద్య పరీక్షలు చేపి న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. కార్యక్రమంలో భీంపూర్ పీహెచ్‌సీ వైద్యాధికారి నిఖిల్‌రాజ్, హెచ్‌ఈవో లింగంపల్లి జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, సిబ్బంది పూర్ణిమ, దివ్య, సంధ్యారాణి, సుజాత,విష్ణుకుమార్ పాల్గొన్నారు.